నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

శుక్రవారం 17 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 17, 2023

YADADRI BHUVANAGIRI

పేజీలు PAGES : 12

# కాంగ్రెస్ చేసింది లేదు చేసేదీ లేదు

## ఆ పార్టీ నాయకులు అసమర్థులు

60 ఏండ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడేం చేస్తారు

బీఆర్ఎస్‌తోనే మరింత ప్రగతి.. కారు గుర్తుకు ఓటేసి అండగా నిలబడాలి

బీబీనగర్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి





బీబీనగర్ మండలం నెమరుగొమ్ముల గ్రామంలో బీఆర్ఎస్ ప్రచారానికి పెద్ద ఎత్తున హాజరైన జనం, మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు చేసిందేమీ లేదని, కొత్తగా చేసేది కూడా లేదని బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నాయకులు అసమర్థులని, 60 ఏండ్లలో అభివృద్ధి చేయని వారు ఇప్పుడేం చేస్తారని ప్రశ్నించారు. బీబీనగర్ మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పైళ్ల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. సాగు నీరు, 24 గంటలతో వ్యవసాయం పండుగలా మారిందని తెలిపారు. అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్న బీఆర్ఎస్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. ప్రచారానికి వచ్చిన పైళ్లకు ప్రజలు ఘన స్వాగతం పలికారు.

– బీబీనగర్, నవంబర్ 16

3లో..

# బీఆర్ఎస్ పాలనలోనే తండాల అభివృద్ధి

## గిరిజనుల ఆత్మగౌరవం పెంచింది సీఎం కేసీఆరే

తండాలను పంచాయతీలుగా గుర్తింపు.. వసతుల కల్పన

మరింత అభివృద్ధి కోసం మరోసారి ఆశీర్వదించండి

తుర్కపల్లి మండలంలో బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ప్రచారం



తుర్కపల్లి మండలం బద్దుతండాలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి

2లో..

బీఆర్ఎస్ పాలనలోనే తండాలు సమగ్రాభివృద్ధి సాధించాయని, వివిధ సంక్షేమ కార్యక్రమాలతో సీఎం కేసీఆర్ గిరిజనుల్లో ఆత్మగౌరవం నింపారని బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. తుర్కపల్లి మండలంలోని పలు తండాల్లో గురువారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గిరిజన మహిళలు మంగళహారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ 500 జనాభా కలిగిన ప్రతి తండాను ప్రభుత్వం గ్రామ పంచాయతీగా మార్చిందని, తండాలకు బీటీ రోడ్లు, వీధివీధినా సీసీ రోడ్లు నిర్మించిందని అన్నారు. ఇంటింటికీ స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీరు అందిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కరెంట్ కష్టాలు తప్పవని చెప్పారు. మరింత అభివృద్ధికి తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు.

– తుర్కపల్లి, నవంబర్16

# ప్రగతి సిరి పోచంపల్లి

చేనేత వస్త్రాలు, పట్టు చీరెలకు ప్రసిద్ధి చెందిన పోచంపల్లి పట్టణం కొత్తరూపు సంతరించుకున్నది. సమైక్య పాలనలో కనీస వసతులు లేక అధ్వానస్థితిలో ఉండగా స్వరాష్ట్రంలో అన్ని హంగులు అద్దుకుంటున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీగా మార్చి రూ.50 కోట్ల నిధులు విడుదల చేయడంతో సర్వాంగ సుందరంగా మారింది. స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి పట్టణంలోని ప్రధాన రహదారిని నాలుగు లైన్లుగా విస్తరించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. ప్రతి వీధికి సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించారు. ఎక్కడికక్కడ మొక్కలు పెంచడంతోపాటు పార్కులు ఏర్పాటు చేయడంతో పచ్చదనం ఉట్టిపడుతున్నది. వివిధ దేశాలు, ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు కొత్త అనుభూతిని పంచుతున్నది. చౌరస్తాలో ఏర్పాటు చేసిన చేనేత కార్మికుడి విగ్రహం చేనేత ఔన్నత్యాన్ని ఇనుమడింప జేస్తున్నది.

– భూదాన్ పోచంపల్లి, నవంబర్ 16

5లో..

అభివృద్ధిలో దూసుకెళ్తున్న మున్సిపాలిటీ

రూ.50 కోట్లతో వివిధ రకాల పనులు

ప్రధాన రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్‌తో కొత్త కళ

ప్రతి వీధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం

హరితహారంలో పెద్ద ఎత్తున మొక్కల నాటింపు

పర్యాటకంగానూ ప్రత్యేక హంగులు



రోడ్డు విస్తరణతో విశాలంగా మారిన పోచంపల్లి ప్రధాన రహదారి

# సీఎం కేసీఆర్‌తోనే యువతకు భవిష్యత్



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

3లో..

నీటి మీద బుడగలాంటి వ్యక్తి కుంభం అనిల్

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరికలు